
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సెలవుపై జలదంకి తహశీల్దార్

**జలదంకి, అక్టోబర్22, ప్రభాతవార్త:** జలదంకి తహసిల్‌దార్ శీతామహాలక్ష్మి నెలరోజుల సెలవుపై వెళ్ళా రు. గతమూడురోజుల క్రితం అమె అనారోగ్య కారణాలతో కార్యాలయంలోనే సొమ్మసిల్లారు.

దీంతో హుటా హుటిన స్తానిక వైద్యదాదికారి శ్రీనివాసులు ప్రాధమిక చికిత్స చేసి మెరుగైన వైద్యంకై కావలికి తరలిం చారు. ఆరోగ్యం కొంత కుదుటపడిన అనంతరం డాక్టర్ల సూచనమేరకు ఆమె సెలవు పెట్టారని తెలి సింది. ఇన్‌చార్జ భాద్యతలను కలిగిరి తహసిల్‌దార్‌కు అప్పగించినట్లు కార్యాల వర్గాలు చెప్పడాన్నిబట్టి తెలుస్తుంది.

## మహిళ పై కత్తితో దాడి కేసులో వ్యక్తి అరెస్ట్



**కొడవలూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని నార్తరాజుపాలెం రొయ్యల ఫ్యాక్టరీ వద్ద ఓ మహిళపై గురువారం కత్తితో దాడి చేసిన వ్యక్తిని ఒక్కరోజు వ్యవధిలోనే కోవూరు మండలంలోని ఇనమడుగు సెంటర్‌లో అరెస్ట్ చేశామని బుచ్చి సీఐ సీహెచ్ కోటేశ్వరావు తెలిపారు. కొడవలూరు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడవలూరు మండలం మానేగుంటపాడు చెందిన చెంచులక్ష్మికి 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వారి ఇద్దరు కుమార్తెలున్నారు. ఏడేళ్లగా అమె కోవూరు మండలం లేగుంటపాడు పశువైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్‌గా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తుంది ఈ క్రమంలో ఆ వైద్యశాల సమీపంలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ స్వర్ణా సురేష్‌తో అమెకు పరిచయం ఏర్పడింది. ఈ విషయం తెలిసిన భర్త ఆమెను వదిలేశారు. ఈ క్రమంలో చెంచులక్ష్మి మరోక వ్యక్తితో సన్నిహితంగా ఉంటోందన్న అనుమానంతో సురేష్ వేదించసాగేడు. దీంతో ఆమె మూడునెలలూగా విధులకు వెళ్ళడం లేదు, ఈ క్రమంలో ఆమె ఉద్యోగ నిమిత్తం ఉన్నతాధికారులను కలిసేందుకు గురువారం కోవూరుకు రాగా సురేష్ ఆమె దగ్గరకు వెళ్ళి గొడవపడ్డాడు. దీంతో అమె నార్తరాజుపాలెం వెళ్ళేందుకఉ ఆటో ఎక్కి బయలుదేరంగా సురేష్ వెంబడించాడు. నార్తరాజుపాళెం రొయ్యల ఫ్యాక్టరీ వద్ద ఆటోకు తన మోటారుబైక్‌ను అడ్డంగా పెట్టి చెంచులక్ష్మిపై కత్తితో దాడి చేయగా ఆమె చేతులు అడ్డు పెట్టడంతో రక్తగాయాలయ్యాయి చుట్టుప్రక్కల వారు చూసి కేకలు వేయడంతో సురేష్ పరారయ్యారు సమాచారం అందుకున్న కొడవలూరు ఎస్సై సుబ్బారావు వెంటనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందుతుడి కోసం గాలించారు. శుక్రవారం మధ్యాహ్నం ఇనమడుగు సెంటర్‌లో సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిని పట్టుకోవడం లో ప్రతిభ చూపిన ఎస్సై, పీసీలు ఆనంద్, రాజకిశోర్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, సునీల్, హెచ్‌జీ రామ్మోహన్‌ను ఎస్పీ సీహెచ్ విజయారావు అభినందిచారు. ముద్దాయి సురేష్‌ను శనివారం శిక్ష నిమిత్తం రిమైడ్‌కు పంపించామని కొడవలూరు ఎస్సై సుబ్బారావు తెలిపారు.

## నాడు-నేడు పనులు పరిశీలించిన ఐటిడిఎ అధికారిణి



**బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శాంతినగర్‌లో జరుగుతున్న నాడు-నేడు పనులను ఐటిడిఎ ఏఎమ్ శాంతకుమారి ప్రధానోపాధ్యాయులతో ప్రగతి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర ్భంగా ప్రభుత్వం నాడు-నేడు పధకం ద్వారా పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేశాయనని అన్నారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు ,ఏసిసి ఉషారాణి, డిఇఒ రమేష్ ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. నాడు-నేడు పనులలో మన జిల్లాను ప్రధమస్దానంలోకి తీసుకొని రావాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.వి ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టిపై రౌడీషీట్ ఓపెన్ చేసిన పోలీసులు?



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కావలి మాజీ ఎయంసి చైర్మన్, కావలి మాజీ పట్టణ అధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లపై పోలీసులు రౌడ్‌షీట్ ఓపెన్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. శనివారం ఈ విషయం ఒక్కసారిగా పోలీస్ వర్గాలలో నుంచి గుప్పుమని బయటకు వచ్చింది. టిడిపి ఆవిర్బావం నుంచి కొనసాగుతున్న మలిశెట్టి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన సతీమణి మలిశెట్టి విజయలక్ష్మి కౌన్సిలర్‌గా కూడా పనిచేశారు. వైసిపి పాలనలో ఇటీవల తెలుగుదేశం పార్టీ నిర్వహించిన విలేకర్ల సమావేశాలలో పాల్గొంటూ తనదైన శైలిలో వైసిపి నేతలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ ప్రభుత్వ పాలనలో గత రెండు సంవత్సరాల క్రితం మలిశెట్టిపై ఎస్సీ,ఎస్టీ కేసు కూడా నమోదు చేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో ఇటీవల జరిగిన మీడియా సమావేశాలలో వైసిపి నేతలపై ఘాటైన విమర్శలు చేశారు. దీంతో అధికార పార్టీ నేతలు పోలీసులపై వత్తిడి తెచ్చి తనపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు శనివారం మలిశెట్టి వెంకటేశ్వర్లు విలేకరులతో చెప్పారు. మలిశెట్టిపై రౌడీషీట్ ఓపెన్ చేశారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో కావలి రాజకీయాలలో తీవ్ర సంచలనం సృష్టించింది. తెలుగుదేశం వర్గాలలో ఉత్కంఠతను రేకెత్తించింది.

## కాలుష్య నియంత్రణమండలి అధికారులపై మాజీ ఎం.పి ఆగ్రహం



**ముత్తుకూరు, అక్టోబర్22, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలో పరిశ్రమల వచ్చే కాలుష్యంవల్ల ప్రజలు అ నేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రేస్ మాజీ ఎం.పి చింతామోహన్ అన్నారు. శనివారం మండ లకేంద్రం లోని ఎం.పి.డి.ఒ కార్యాలయ ఆవరణం ఎదుట విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యనియంత్రణ మండలి అధికారులు పరిశ్రమలవద్ద ముడుపులు తీసుకుంటూ ప్రజల ఆరోగ్యాలు మాకేంమంటూ వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. చుట్టుప్రక్కల పరిశ్రమలలో ఎక్కడైనా గ్రీన్‌బెల్ట్ ఏర్పాటుచేశారా అని పరిశ్రమల యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. కాలుష్యనివారణ తక్షణచర్యలు తీసుకునే దాఖలేమన్నా ఉన్యాయా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎందుకు పర్యావరణ పరిం ్క్షణగూర్చి అదికారులు స్పందించడంలేదని ఘాటుగా అన్నారు. అదే కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే బకే రాజదాని ఏర్పాటు ఎ.పికి ప్రత్యేకహోదా ఏర్పాటుచేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. పంట పాళెంపంచాయతి కాలుష్యంకోరల్లో చిక్కుకుందని దీనిపై అధికారులు వెంటనే స్పందించకపోతే డబ్లు. హెచ్. ఒకి, ఐ.సి.ఎమ్. ఆర్‌కి లేఖవ్రాస్తామని అక్కడకూడా పరిష్కారం కాకపోతే సుప్రీమ్‌కోర్టులో ఫోల్ వేస్తామనిచెప్పారు. ఈకార్యక్రమంలో పోలా. చంద్రశేఖర్, పంటా. శ్రీనివాసులరెడ్డి, తారకేశవరెడ్డి, భాస్క ర్, నాగరాజు, నాగబూషణం, శివ తదితరులు పాల్గొన్నారు.

# 27న సి.ఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు





**ముత్తుకూరు, అక్టోబర్22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేలటూరులో నిర్మితమైవున్న ఎ.పి జన్‌కో మూడవయూనిటన్ ప్రారంబించేందుకు ఈనెల27న రావడం జరుగుతుందని సి.ఎం ప్రోగ్రామ్ కోఅర్డినేటన్ తలసిల రఘురామ్, మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిలు సంయుక్తంగా తెలిపారు. శనివారం ఎ.పి జన్‌కో అధికారులతో కలసి సభాప్రాంగనాన్ని, హెలిపాడ్, పైలాన్ తదితర ప్రాంతాలను క్షుణ్ణం గా పరిశీలించారు. సి.ఎం చేతులు మీదుగా కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్న మత్యకారేతర ప్యా కేజిని సి.ఎం చేతుల మీదుగా బటన్‌నొక్కి లబ్దిదారులు ఖాతాలలో జమచేయడం జరుగుతుం దన్నా రు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్.పి విజయరావు, జాయింట్ కలెక్టర్ కూర్మానాద్, ఎ.పి జన్‌కో రాష్ట్ర డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు, సి.ఇ నాగరాజు. ఆర్.డి.ఒ మలోల, తహసిల్ రార్ మనోహర్‌రావు, మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్దనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మత్యకారేతర ప్యాకేజి పంపిణీకి సర్వంసిద్ధం

ఈనెల 27వతేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేలటూ రులో నిర్మితమైవున్న ఏ.పి జన్‌కో మూడవయూనిట్ జాతికిఅంకితం చేయడం జరుగుతుందని ఎన్నో రోజుల నుంచి కలలు కంటున్న మత్యకారేతర ప్యాకేజిని పంపిణీచేయడం జరుగుతుందని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి అన్నారు. శనివారం ముత్తుకూరు మండలంలోని నారికేలపల్లి పంచాయతీలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్తానిక వై.సి.పి నాయకులు కాటంరెడ్డి. వసంత కుమార్‌రెడ్డి మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. రెండవసారి సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యటించడం చాలా అనందంగా వుందన్నారు. మండల కన్వీనర్ మెట్టా వష్ణువర్దనరెడ్డి, సర్పంచ్ కృష్ణవేణి, పంటపాళెం సర్పంఛ్ ఆలపాక సీనయ్య పాల్గొన్నారు.

# ఆత్మకూరు బస్టాండు కూడలి అభివృద్ధికి కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు22 ప్రభాతవార్త** నగరంలోని ఆత్మకూరు బస్టాండు కూడలి అభివృద్ధికి కృషి చేస్తున్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరు బసా ్టండు వద్ద రూ.1.3కోట్ల అండర్‌బ్రిడ్జి పనులకు సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆత్మకూరు బస్టాండు దిగువ ప్రాంతం సుందరంగా మారనుందన్నారు. అస్తవ్యస్తంగా ఉండే ఈప్రాంతం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. మినిబైపాస్ క్రమపద్దతిలో అభివృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి పనులకు కృషి చేస్తోన్న ఎమ్మెల్యే అనిల్‌ను అభినందించారు. అనిల్ మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈనేపధ్యంలోనే ముఖ్యమంత్రి నిధులు విరివిగా మంజురు చేస్తున్నారంటూ ధన్యవాదాలు తెలిపారు. విజయడెయిరీ చైర్మెన్ కొం డ్రెడ్డి రంగారెడ్డి, వైకాపా రాష్ట్రకార్యదర్శి సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి, డిప్యూటి మేయర్ ఖలీల్‌అహ్మద్, ఆఫ్కాఫ్ చైర్మెన్ కొండూరు అనిల్‌బాబు, జడ్పీటిసి మల్లు సుధాకరరెడ్డి, నాయకులు స్వర్ణావెంకయ్య, కోటేశ్వరరెడ్డి, తదితర కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.


# గుడిసె తలుపుతట్టిన వైద్యం



**చేజర్ల, అక్టోబర్22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో భాగంగా ఫ్యామిలీ ఫిజీషియన్ ట్రైల్‌రన్ సత్ఫలితాలనిస్తోంది. ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేసే వైద్యులు ఇకపై ఇంటింటికి వెళ్ళి ఫ్యామిలీ ఫిజీషియన్‌గా వైద్యసేవలు అందించాలని ఉత్తర్వులు జారీచేసింది. అందులో భాగంగా చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన డాక్టర్ నవీన్ శనివారం చేజర్ల మండలం వావిలేరులోని ఇల్లిల్లు తిరిగి వారికి అవసరమైన వైద్యసేవలను అందించారు. గ్రామంలోని ఇళ్ళలో తిరుగుతూ గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్యాల గురించి తెలుసుకొని వారికి అవసరమైన వైద్యసేవలు అందించారు. హెల్త్ క్లినిక్‌లోను , పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా ఇంటి వద్దే వైద్యసేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లాను ఈపథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్‌గా రూపొందించినట్లు డాక్టర్ నవీన్ తెలిపారు.

ఒక డాక్టర్ ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చి రోగులకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తారని, మరో డాక్టర్ ఆరోగ్యసిబ్బందితో కలిసి వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల్లోను , ఫ్యామిలీ డాక్టర్‌గాను తిరిగి వైద్యసేవలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు. వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో 67రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. 14రకాల పరిక్షలను కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, 104సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ హరిత నగరంగా తీర్చిదిద్దుదాం



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** జగనన్న హరిత నగరాలు కార్యక్రమం అమలులో భాగంగా నగరవ్యాప్తంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణతో ఆదర్శ నెల్లూరు హరిత నగరాన్ని తీర్చిదిద్దుదామని కమిషనర్ డి.హరిత ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివిధ అంశాలపై సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యాన్ని సాధించేందుకు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న హరిత నగరాలు కార్యక్రమాన్ని నగరవ్యాప్తంగా విజయవంతం చేయాలని సూచించారు. పర్యావరణ హితానికై జాతీయ హరిత ట్రిబ్యునల్ నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ ఆచరించేలా చైతన్యం కలిగించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం, 15వ ఆర్థిక సంఘం నిధుల నిర్వహణ అంశాలపై అధికారులతో కమిషనర్ చర్చించారు. నగరవ్యాప్తంగా దెబ్బ తిన్న రోడ్లను గుర్తించి మరమ్మతులకై ఆర్‌అండ్‌బి విభాగానికి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. దీపావళి పండుగ అనంతరం నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడానికి అవసరమైన అన్ని చర్యలను పటిష్టంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ సంజయ్ శ్రీనివాస్, ఉద్యానశాఖ ఈడీ ప్రదీప్, డీఈలు శేషగిరిరావు, సురేస్, చంద్రయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్నమ్మ జలకళ

నెల్లూరు పెన్నానది జలకళను సంతరించుకుంది. ఇటీవల కురిసిన వర్షాలకు సోమశిలకు వరదప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో సోమశిల ప్రాజెక్టు గేట్లు ఎత్తి కిందకు నీటిని వదిలారు. నెల్లూరులో పెన్నానదిపై నిర్మించిన బ్యారేజీ సైతం నిర్మాణం పూర్తిచేసుకుంది. దీంతో సందర్శకులు బారులు తీరుతున్నారు. నింగి, నీరు నీలిరంగుతో ఏకమైనట్లు ఆ రెండింటిని పెన్నాబ్యారేజీ వేరుచేస్తున్నట్లు ఉన్న సుందర దశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి





## కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు



**బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా వ్యవహ రించి ప్రభుత్వ రంగ సంస్థల్ని దారాదత్తం చేస్తున్నాయని సిపియం మండల కన్వీనర్ తుమ్మల వెంకయ్య విమర్శించారు. మండల పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మా ట్లాడారు. కేంద్ర ప్రభు త్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ముత్తుకూరు వద్ద కృష్ణపట్నం దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రైవేటీకరణ చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం దయనీయమన్నారు. రాష్ట్రంలో అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయక పోవడం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు భద్రత కల్పించకపోవడం, ఉద్యోగ, కార్మికుల హక్కులకు భంగం కల్గి స్తున్నాయని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుంద న్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు వారి హక్కులకు అండగా వుండి పోరాడే ఉపాధ్యాయ అభ్యర్ధిగా పిడి ఎఫ్ బల పర్చిన పి.బాబుల్‌రెడ్డి, పట్టభద్రుల అభ్యర్ధిగా వెంకటేశ్వర్లరెడ్డిలను వారు విజ్ఞతతో ఓటు వేసి గెలి పించాలని కోరారు. ఈ సమావేశంలో పి.శ్రీనివాసులు, అన్వర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు




**బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను క్లీన్‌అండ్‌గ్రీన్ కార్యక్రమంలో భాగంగా శుభ్రపర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.వీరనారాయణరెడ్డి, డైరెక్టర్ కె.రాజారెడ్డిలు తెలిపారు. పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ బి.ప్రవీణ్‌కుమార్, సీమాతబాసుతో పాటు కళాశాలవైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత దీపావళి ప్రతి ఒక్కరి బాధ్యత



**కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు కాలుష్య రహిత దీపావళిని చేసుకోవాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు తెలిపారు. టివిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పర్యావరణానికి హాని కలిగించే క్రాకర్స్ (టపాసులు) వినియోగించకుండా ప్రమిదల వెలుగుల మధ్య దీపావళి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పర్యావరణానికి మనం ఎంత మేలు చేస్తామో అదే విధంగా పర్యావరణం మనకు మేలు చేస్తుందన్నారు. ఈ టపా సుల వల్ల సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ వంటి విష వాయువులు వెదజల్లడం వల్ల ముక్కు, గొంతు నొప్పి, జలుబు, తలనొప్పి , శ్వాసకోశ వ్యాధులు, కళ్ళ మంటలు, ఓజోన్ పొర దెబ్బతినడం, ఇంకా మానసిక వ్యాధులు, వినికిడి శక్తి పోవడం వంటి రుగ్మతలకు లోనుకావడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నచ్చచెప్పి తక్కువ పొగ, ధ్వని కల్గిన గ్రీన్ క్రాకర్స్ వాడే విధంగా ప్రోత్స హించాలన్నారు. భావిభారత పౌరులకు ఆహ్లాదకరమైన, కాలుష్య రహిత సమాజాన్ని అందించాలని ఆయన కోరారు.

## చక్కా నరసింహంకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ చక్కా నరసింహం భౌతికకాయానికి శనివారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చక్కా నరసింహం మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారికి మనోధైర్యం ఇచ్చారు. కాటంరెడ్డి వెంట అనుమాలశెట్టి శివ, పాలవల్లి పద్మనాభరెడ్డి, కర్నాటి సుబ్బారావు, నాగసూరి సురేష్, కోటా శ్రీనివాసులురెడ్డి, పంగావెంగళ్‌రెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, కె.గోపీకృష్ణ, ఏరట రమేష్, ఎస్.వేణుబాబు, అప్పల కళ్యాణ్‌చక్రవర్తి, అడపాల నిఖిల్, గుర్రం మల్లికార్జున చౌదరి, రాయిని కృషయ్యలు వున్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో నేడు ఉచిత వైద్య శిబిరం

**అల్లూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త** దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ నందు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని డిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె వ్యాధి నిపుణులు భక్తవత్సలరెడ్డి, జనరల్ ఫిజీషియన్ సాయికుమార్, ఎ.ప్రవీణ్‌లు వైద్య సిబ్బందితో అల్లూరు మండల ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసే వారు దేవిరెడ్డి శారద హెల్త్ సెంటర్ నందు ముందుగా అపాట్‌మెంట్ తీసుకోవచ్చునని తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ఏమి తినకుండా వచ్చి సంప్రదించాలని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే రోగులు తమ వద్ద వున్న పాత మెడికల్ రిపోర్టులు తీసుకురావాలని కోరారు. శిబిరానికి హాజరయ్యే వారికి పరీక్షలు చేసి మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చక్కా భౌతికకాయంపై టిడిపి జెండా వుంచి నివాళులర్పించిన మాలేపాటి



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సీనియర్ నా యకులు, టిడిపి కావలి పట్టణ మాజీ అధ్యక్షులు, ఆర్యవైశ్య ప్రముఖులు చక్కా నరసింహం మృతిచెందారు. ఆయన అంత్యక్రియలు శని వారం కావలిలో జరిగాయి. అంత్యక్రియలలో తెలుగుదేశం పార్టీ కావలి నియో జకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. చక్కా నరసింహం భౌతికకాయంపై పార్టీ జెం డాను వుంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చక్కా కుటుంబ సభ్యులను ఓదార్చా మనోధైర్యం ఇచ్చారు. అనంతరం మాలేపాటి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చక్కా నరసింహం మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వుంటూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని తెలిపారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చక్కా నరసింహం అమరహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో కంటి వైద్యశిబిరం



**నెల్లూరురూరల్, అక్టోబరు22 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉచితకంటి వైద్యశిబిరాన్ని నిర్వ హించారు. స్మార్ట్‌విజన్ కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజేంద్రరెడ్డి విద్యార్థులను పరీక్షించి తగు సలహాలు, సూచనలు చేశారు. వైద్యశిబిరాన్ని కళాశాల చైర్మె న్ పి.వి శ్రీనాథ్‌రెడ్డి ప్రారంభించారు. సిఇఒ రాజాయాదవ్ ఈసందర్భంగా మాట్లాడుతూ, జ్ఞానేంద్రియాలలోనయనాల విశిష్టతను వివరించారు. టెక్నీషియన్లు సందీప్, నాగేశ్వరి, మార్కెటింగ్ డైరెక్టర్ వెంకటేష్, ప్రిన్సిపల్ మారుతిప్రసాద్‌రెడ్డి, ఎఒ పుల్లయ్య, ప్రొఫెసర్లు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శ్రీకాంత్ తదితర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు అధికసంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## అంత్యక్రియలకు కెఎస్ఆర్ ట్రస్ట్ చేయూత

**అల్లూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని అల్లూరుపేట చవటపాళెంలో తాళ్ళూరి లక్ష్మయ్య (56), రామాపురం కాలనీకి చెందిన నంబూరి శీనయ్య(60), తూర్పుగోగులపల్లి హరిజనవాడకు చెందిన పల్లెబోయిన కాంతమ్మ(51)లు మరణించారు. వారి అంత్యక్రియలకు కెఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కందల రాజారెడ్డి సహకారంతో ఒక్కొక్కరికి మూడు వేలు రూపాయల చొప్పున వారి కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులు జోసఫ్ అందజేశారు.

## అనుమతులు లేకుండానే టపాకాయలు అమ్మకాలకు రంగం సిద్ధం

**అనంతసాగరం, అక్టోబర్22, ప్రభాతవార్త:** ఈనెల 24వ తేదీన దీపావళి పండుగను పురస్కరించుకొని మండలంలో బాణాసంచా అమ్మకాలకు వ్యాపారులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈక్రమంలో వ్యాపారస్తులు తహసిల్దార్ ,పోలీస్, అగ్నిమాపక శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ మండలంలోని గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారులు బాణాసంచా దుకాణాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. అధికారులు స్పందించి అనుమతులు లేని బాణాసంచా దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## కలిగిరి మండలంలో 19 పింఛన్ల పరిశీలన.



**కలిగిరి, అక్టోబర్22, ప్రభాతవార్త:** కలిగిరి మండలంలో అనుమానితులుగా ఉన్న 19మంది పింఛన్లను పైఅధికారుల ఆదేశాల మేరకు శనివారం పరిశీలించడం జరిగిందని యంపిడిఓ కళాదర్ రావు తెలిపారు. వైయస్సార్ పింఛన్‌కానుక పింఛన్ల విషయంలో మండలంలోని వివిధగ్రామాలకు చెందిన 19మంది పింఛన్లను అధికారులు అనుమానాలు వ్యక్త పరిచారు. ఆయా పింఛన్ల విషయంలో యంపిడిఓ ఆద్వర్యంలో అను మానస్పదంగా ఉన్న వారి(గమ్మీపింగర్ ప్రింట్స్)లను, వాలెంటీర్ల వేలిముద్రలను తీసుకొని తేడా గమ నించారు. వారి వివరాలనూ తనిఖీచేశారు. యంపిడిఓ మాట్లాడుతూ 19మంది పింఛన్ దారులునిజమైన లబ్ధి దారులు అని తెలిసిందన్నారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## పంట నమోదు జాబితాలను క్షేత్రస్థాయిలో పరిశీలన



**కొడవలూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని ఖరీఫ్ సీజన్లో చేసినటువంటి పంట నమోదు జాబితాను కోవూరు ఎడిఎ డి. సుజాత పరిశీలించారు. ఈ ప్రక్రియలో భాగంగా కొడవలూరు గ్రామంలో కొన్ని పొలాల పరిశీలించడం జరిగింది. గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసినటువంటి పంట నమోదు జాబితా ప్రకారం ఖరీఫ్‌సీజన్లో సాగు చేసిన రైతుల వివరాలు, పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి సిహెచ్. లక్ష్మి విఆర్వో రఘురామయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు కవిత, ప్రసాద్, విష్ణు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి



**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీకార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో నమోదైన ఓట్లన్నీ రద్దు చేయడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నారని, వారిని గెలిపించేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. కోవూరు మండలం నుంచి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ తీసుకుని వచ్చి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా అష్రఫ్ ఉల్లాఖాన్ జయంతి వేడుకలు




**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు అష్రఫ్ ఉల్లాఖాన్ 127వ జయంతి వేడుకలను సీపీఎం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ జిల్లా నాయకులు చాన్‌బాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో 7 లక్షల పైగా ముస్లింలు అశువులు బాసారన్నారు. అష్రఫ్ ఉల్లాఖాన్‌ను చిన్న వయస్సులోనే బ్రిటీష్ వారు ఉరి తీశారన్నారు. అటువంటి వ్యక్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు అఫ్రోజ్, ఖాదర్‌బాషా, ఎస్‌కే బాబు, కరిముల్లా, కాలేషా, తదితరులు ఉన్నారు.

## పలెల ప్రజలకు ఇంటివద్దకే సేవలు



**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ముంగిటికే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఫ్యామిటీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని వైద్యులు డాక్టర్ హరిబాబు తెలిపారు. కోవూరు మండలంలోని గ్రామ సచివాలయం -3లో శనివారం వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో రెండు పర్యాయాలు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు వైద్య సేవలను అందజేయడం జరుగుతుందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దిలీప్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలి



**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలని ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో శనివారం ఆయన విద్యార్థులకు అందిస్తున్న భోజనం వివరాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్షేమాధికారి విద్యార్థుల బాగోగులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారులు పద్మ, సుప్రజమేరీలకు పలు సూచనలు చేశారు.

## నిబంధనల ప్రకారం అమ్మకాలు సాగాలి



**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వేరోడ్డు ప్రాంతంలో రాధాకృష్ణారెడ్డి అతిథి గృహ ప్రాం గణంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల యాజమానులు నిబంధనల ప్రకారం అమ్మకాలు చేపట్టడమే కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లఓ బాణాసంచా దుకాణదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దీపావళి సందర్భంగా విక్రయించే క్రాకర్స్ అమ్మకాల్లో తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## రబీసీజన్‌లో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**సైదాపురం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రానున్న రబీసీజన్‌కు సంబంధించి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలో ఈ-పంట నమోదులో భాగంగా వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన ఈ-పంటను శనివారం ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌కు సంబంధించి రైతులు ఎటువంటి పంటలు వేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ-పంట నమోదులో ఎటువంటి తప్పిదం లేకుండా చేయాల్సిందిగా గ్రామ వ్యవసాయ సహాయకులకు ఆమె సూచించారు. అలాగే పంట వేసిన ప్రతి రైతు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ-కేవైసీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు లబ్ధి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వలంటీర్ల పనితీరు మెరుగుపరచుకోవాలి



**సైదాపురం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న వలంటీర్లు పనితీరు మెరుగుపరచుకోవాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక సమైక్య కార్యాలయంలో శనివారం వలంటీర్లతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని, సచివాలయాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది, గ్రామ వలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మండలంలో 41 మంది వలంటీర్లు సకాలంలో సర్వే చేయనందున అమరావతి సచివాలయం నుంచి వారి వివరాలను పంపడం జరిగిందని సర్వేలో సాంకేతిక లోపాలను ఎలా అధిగమించాలో వలంటీర్లకు వివరించారు. అనంతరం మండలంలో సాంకేతిక లోపం వలన 22 మంది పెన్షనర్లు బయోమెట్రిక్ సమస్య వచ్చినందు వలన క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు రామసాగరం గ్రామంలో స్వయంగా బయోమెట్రిక్‌ను ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ పరిశీలించారు. ఆయన వెంట ఈవోపీఆర్‌డి శశీంద్రాణి, ఎంఎల్‌వో సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణచైతన్య ఉన్నారు.

## పోలీసులకు పండ్లు పంపిణీ చేసిన వెంకటరమణయ్య

**నెల్లూరు టౌన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న పోలీసులకు పండ్లు పంపిణీ చేసినట్లు జాతీయ సామాజిక కార్యకర్త బహుజన ప్రజా సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ డెవలప్‌మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య తెలిపారు. నెల్లూరు నగరంలోని తమ కార్యాలయం నందు పోలీసు అమరవీరుల్లో ఒకరైన ఉమేష్‌చంద్ర ఐపిఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా నిరంతరం ప్రజల శ్రేయస్సు పరమావిధిగా భావిస్తూ సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న పోలీసుల సేవలను అభినందిస్తూ అమరవీరులైన పోలీసులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట అశోక్, రాఘవ, అనిల్, హరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు అవగాహనా సదస్సు




**నెల్లూరు టౌన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని జనార్ధన్‌రెడ్డికాలనీ నందు చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో న్యాయసేవ శాఖ, పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖలతో కలిసి ట్రాన్స్‌జెండర్లకు, ఎంఎస్ఎంలకు, ఎఫ్ఎస్‌డబ్ల్యూలకు సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా డిఎల్ఎస్ఎ, జడ్జి శ్రీనివాస్‌నాయక్, ఎడిఎంహెచ్‌వో వెంకటప్రసాద్, ఇన్‌చార్జ్ డిపిఎం శివ, రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుబ్బారావు, సిజెడబ్ల్యూ ఎస్‌పిడి ఐ.శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా హిజ్రా సంఘం అధ్యక్షురాలు ఆర్.అలేఖ్య, ఉపాధ్యక్షురాలు ఎస్.సులోచన, జిల్లా ఇతర ఎన్‌జీవో ప్రాజెక్ట్ మేనేజర్స్, 35 మంది హిజ్రాలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో కాన్సర్ అవగాహనా సదస్సు




**నెల్లూరురూరల్, అక్టోబరు22 ప్రభాతవార్త** నగరంలోని మెడికవర్ కాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో శనివారం బ్రెస్ట్ కాన్సర్ అవేర్‌నెస్‌డే సందర్భంగా వ్యాధిగ్రస్తులు, సిబ్బందికి అవగాహనా సదస్సును నిర్వహించారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాతో పాటూ వివిద జిల్లాల నుండి వ్యాధిగ్రస్తులు ఈకార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. చికిత్సల అనంతరం వ్యాధి నుండి పూర్తిగా కోలుకున్న రోగులు తమ అనుభవాలను వివరించారు. ఎంతో శ్రద్ధతో తమను అరోగ్యవంతులుగా తీర్చిదిద్దిన వైద్యులు, సిబ్బందిని వ్యాధిగ్రస్తులు ఈసందర్భంగా సత్కరించారు. సంబంధిత వైద్యనిపుణులు రంగరామన్, శ్రీవిద్య, ముత్తు, అవినాష్, శ్రేయాస్, ప్రియ, సాయి తదితరులు రోగులకు వైద్యవిధానాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కాన్సర్ వ్యాధి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గతంలో మహానగరాలకే పరిమితమైన పరీక్షలు ప్రస్తుతం తమ ఇనిస్టిట్యూట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. యేటా పరీక్షలు చేయించుకుని వ్యాధి రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను చేపడుతోన్న మెడికవర్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. జీవనశైలిలో మార్పులే వ్యాధి వ్యాప్తికి కారణమన్నారు. 45ఏళ్ళ మహిళలు డిజిటల్ మామోగ్రామ్ చేయించుకోవాలన్నారు. సెంటర్‌హెడ్ డాక్టర్ గణేష్ నాగిరెడ్డి మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన ఆంకాలజిస్ట్‌లు తమ ఇన్సిట్యూట్‌లో నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వ్యాధి నివారణకు కృషి చేస్తున్నామని, తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరురోడ్డు 14 రోజుల క్రితం పగలగొట్టారు

### చెన్నూరు రోడ్డుని మురికి కూపంగా చేశారు



**బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త** అభివృద్ధి పేరుతో ఈనెల 8 వ తేది చెన్నూరురోడ్డులోని బిల్డింగ్‌లు పగల గొట్టి ప్రజలందర్నీ నగరపాలక పంచాయితీ వారు మురికి కూపంలోకి నెట్టివేశారని అఖిలపక్షం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,ఎంవి శేషయ్య,కాసా శ్రీనివాసులు, బండ్ల కొండయ్య, సొల్లేటి ప్రభాకర్,భవన యజ మానులు కుడుముల విజయకృష్ణా,ముల్లంగి వెంకటేశ్వర్లు, విజయశాంతి వెంకటేశ్వర్లు, దుగ్గిశెట్టి వెంక టేశ్వర్లు తదితరులు మాట్లాడారు.14 రోజుల క్రితం డ్రైన్లు తవ్వేసి సర్వేలపేర్లతో కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.చెన్నూరురోడ్డు మొత్తం ఇళ్లన్నీ పగలి గొట్టి వేయడంతో నిచ్చనలు వేసుకొని మిద్దిపైకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.దుర్గంధమైన వాసన వస్తుంది.చెన్నూరురోడ్డులో నడవలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.భవనయజమానులు న్యాయస్దానంకి వెళ్లారన్న కోపంతో ఇండ్ల డాక్యుమెంట్లు తీసుకొని రమ్మన్నారని చెప్పడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.చెన్నూరురోడ్డు బాగు చేయమని ప్రశ్నిస్తే ఇష్టానుసారంగా సమాధానం చెబుతున్నారని విమ ర్శించారు. వ్యాపారాలు నాశనం చేశారు.చిరువ్యాపారుల పొట్టగొట్టారని విమర్శించారు. వెంటనే సంబంధిత అధికారులు స ్పందించి ఆర్‌అండ్‌బి అధికారులు, మండల సర్వేయర్‌ని తీసుకొని వచ్చి మార్కింగ్ చేయండి మేము అందుకు సహకరిస్తామని అన్నారు.చెన్నూరురోడ్డు రెండువైపులు పగలగొట్టి ప్రజల జీవితాలతో ఆడు కుంటున్నారని విమర్శించారు.అర్ధాంతరంగా వచి ్చ చెన్నూరు రోడ్డుని ద్వంసం చేశారు. జెసిబి ఓన ర్లు,నాయకులు ఇష్టానుసారంగా వ్యవహారించి చెన్నూరు రోడ్డుని సర్వనాశనం చేశారని విమర్శించారు. ఆర్ అండ్‌బి అధికారులు రాకుండా మీరు ఎలా పగలగొడతారని విమర్శించారు.వెంటనే చెన్నూరురోడ్డు విషయం సమస్య పరిష్కరించకుంటే ఆందోళనకు పూర్తి స్దాయిలో సిద్ద పడుతామని హెచ్చరించారు.

## సోషల్ మీడియా కన్వీనర్లకు సన్మానం



**సంగం అక్టోబర్ 22 ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజవకర్గ వైఎస్‌ఆర్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్ గా బాల అంకయ్యని ఆత్మకూరు నియోజకర్గ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా ఎన్ ప్రసాద్‌ను నియమించిన సందర్బంగా సంగం మండలం వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, రావుల ప్రసాద్‌గౌడ్ ఆద్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. అలాగే పలువురు సర్పంచ్‌లు,వైసిపి నాయకులు వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో తలుపూరుపాడు వైసిపి నాయకులు కరిముల్లా, గాంధీజనసంఘం సర్పంచ్ మానికల చందు,చెన్నవరప్పాడు వైసిపి నాయకులు పెరుమాళ్ల రవీంద్రబాబు, సంగం వైసిపి నాయకులు సుకమంచి బాస్కర్, బిట్2,3 ఎంపిటిసి పట్టం వేణు, బండిమోహన్, మైనార్టీ నాయకులు జహంగీర్, ఉయ్యాల కరుణాకర్, వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాల పురోగతిలో వెనుకబడిన టిపి గూడూరు



**తోటపల్లిగూడూరు,అక్టోబరు 22 ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు స్పెషల్ ఆఫీసర్ చేజర్ల శ్రీనివాసులు మా ట్లాడుతూ జిల్లాలో తోటపల్లి గూడూరు మండలం గృహ నిర్మాణాల పురోగతిలో వెనుకబడి ఉండటాన్ని గుర్తు చేశారు.ప్రధానంగా ఆయా శాఖల సమన్వయ లోపం కారణంగా ఆయా గ్రామాలలో కేటాయించిన 3118 పిల్లలకు గాను కేవలం 915 పురుగోతిలో ఉన్నాయన్నారు.ప్రధానమైన రెవెన్యూశాఖ వారి సర్వేకి ప్రధాన్య తనిస్తూ చొరవ చేపడంలేదన్నారు.విలుకానిపల్లి సర్పంచ్ పావని తమ గ్రామంలో జగనన్న లేఔట్లలో లబ్ధి దారులు ముందుకొచ్చిన స్థలాలు చూపకపోవడంతో పాటు ఆయా ప్లాట్లలో ఎల్లరాళ్లు నాటలేదన్నారు.దీనివల్ల ఎవరిస్థలం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి కారణంగా లబ్ధిదారులు ముందుకు రావడంలేద న్నా రు.విలుకానిపల్లి లేఅవుట్లలో స్దలాలు చూపాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్న్ ఆదేశించారు.మండలంలోని ఆయా గ్రామాల జగనన్న లేఅవుట్లలో లబ్ధిదారులతో తాను స్వయంగా అవగాహన సమావేశాలు నిర్వహించినప్పటికీ కొన్ని ప్రధానశాఖల సమన్వయ లోపం కారణంగా నిర్మానాలు ముందుసాగడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు.మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ ఉప్పల స్వర్ణలత ఆద్వర్యంలో నిర్వ హించారు.ఈసంధర్బంగడా ఎంపీడీవో హేమలత సమావేశ అజెండా ప్రకారం త్రాగునీరు ఆరోగ్యం పారిశుద్యం ఇతర విషయాలను ప్రస్తావించారు.విద్యుత్ ఇరిగేషన్ వ్యవసాయం,విద్యాశాఖ,ఆర్‌డబ్ల్యూ ఎస్,ఎన్ఆ ర్‌ఈజీఎస్ ఆరోగ్యశాఖ,వెలుగు గృహ నిర్మాణశాఖల అధికారులు తాము చేస్తున్న పురోగతిని సభకు వివరించారు.గ్రామంలో జలజీవన్ పథకంపై సర్పంచ్ ప్రస్తావించగా టెండర్లు పిలిచినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు వివరణ ఇచ్చారు.ముంగల దోరువు సర్పంచ్ కవిత తమ గ్రామ సంఘబంధం సమావేశాల వివరాలను కోరగా ఏపిఎం శైలజ అంగీకరించారు.గడపగడపకు ప్రభుత్వ ప్రచార కార్యక్రమానికి ఆదరణ లభిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఈసంధర్బంగా నరుకూరు ఎంపీటీసి రఘుబాబు మండల పరిషత్ ద్వారా అభివృద్ధి పనులు జరుగతుండటాన్ని అభినందించారు.ఎంపీటిసిలకు సర్పంచ్‌లకు అధికారులకు ప్రత్యేక స్థానాలు కేటాయించాలని కోరడంతో ఎంపీడీవో హేమలత అంఒదుకు సమ్మతించారు.మొత్తం మీద ఈ సమావేశానికి 22 గ్రామ పంచాయతీ సర్పంచులకు గాను కేవలం నలుగురు సర్పంచ్‌లు సమావేశానికి హజరయ్యారు.ఎంపీటీసిలు 15మందికి గాను పదిమంది హాజరైయ్యారు.ఈసమావేశానికి ఎంపీపీతో పాటు వైస్.ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులునాయుడు,కంజినీలమ్మ,జడ్పీటిసి శేషమ్మ,ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ప్రారంభోత్సవానికి మేకపాటికి ఆహ్వానం



**ఉదయగిరి అక్టోబర్ 22 ప్రభాతవార్త** నియోజకవర్గంలోని జలదంకిలో నూతన గ్రందాలయ భవనాన్ని ప్రారంభించేందుకు ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఆహ్వానించిన సందర్బంగా శని వారం ఉదయగిరిలోని వైసిపి క్యాంపు కార్యాలయంలో గ్రంధాలయ సిబ్బంది ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖ ర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు గ్రంధాల యాలు అనేవి భవిష్యత్తులో ఉపయోగపడే బంగారు ఘనులు లాంటవని ప్రజల మేదస్సుకు విద్యార్దులకు ఎంతో ఉపయోగపడే ఇలాంటి గ్రంధాలయాలు ప్రతి గ్రామంలో నెలకొల్పే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు అక్కి భాస్కర్‌రెడ్డి,గడియాల్సి యజ్దాని,గ్రందాలయ సిబ్బంది ఎన్ విజయలక్ష్మి, ఫజులుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో దీపావళి ముందస్తు సంబరాలు



**తోటపల్లిగూడూరు,అక్టోబరు 22 ప్రభాతవార్త** మండలంలోని సౌత్‌ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం దీపావళి ముందస్తు సంబరాలు నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయులు షేక్.అహ్మద్‌భాషా ఆద్వర్యంలో ఉపాధ్యాయులు కే.రమేష్,కే వసంతలక్ష్మి,ఏ.సుభాషిణి తమ తమ సందేశాలలో దీపావళి విశిష్టతను విద్యార్థులకు వివరించారు.అహ్మద్‌భాష తన సందేశంతో చెడుపై మంచి సాధించిడమే దీపావళి ప్రత్యేకత అని తెలియజేయడంతో పాటు ఆనాటి ప్రత్యేకతను తెలియజేశా రు.క థావృత్తాంతాన్ని విపులంగా వివిరించారు.ప్రధానంగా చిన్నారులు కాలుష్యరహితమైన బాణసంచా వినియోగించుకోవాలని ఇందు కోసం జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కూడా ఈవి షయంలో పలు సూచనలు వివరించారు.ఈసంధర్బంగా వి ద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నా యి.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఉపాధ్యక్షురాలు గిరిజా కుమారి,సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

**NELLORE MUNICIPAL CORPORATION**
**NOTICE INVITING EXPRESSION OF INTEREST**

**Roc No: 214/NMC/2022-23** **Dt:22.10.2022**

Nellore Municipal Corporation hereby invites Expression of Interest (EOI) from reputed organizations / consulting firms/ Individuals for the following.

(i) Preparation of DPR for Rejuvenation of Water Bodies.
(ii) Establishment of Play equipments in Childrens Park for 6 years

The Interested parties shall collect the EOI from 25-10-2022 onwards From O/o. the Commissioner, Nellore Municipal Corporation, Nellore.

The Bid document should reach to this office i.e., O/o. The Commissioner, Municipal Corporation, Nellore on ar before 31.10.2022 by 3.00 PM.

**Commissioner**
**Nellore Municipal Corporation**

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ తెలిపారు. కావలి రూరల్ మండలం గౌరవరం జెడ్పీ హైస్కూలులో శనివారం కిశోర బాలబాలికలు, బాల్య వివాహాలు, బాలికలపై జరిగే లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు వల్ల జరిగే అనార్ధాలు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, 100,112,181,1098 మొదలగు హెల్ప్‌లైన్ నెంబర్ల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, సిడిపివో పద్మజాకుమారి, ప్రధానోపాధ్యాయిని యం.బి.భారతిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని క్రమశిక్షణ కలిగి వుండాలన్నారు. శ్రద్ధగా చదువుకోవడం వల్ల భవిష్యత్ బంగారు బాట వేసుకోవచ్చునన్నారు. గురువులను గౌరవించాలన్నారు. 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకు వివాహాలు జరగడం వల్ల జరిగే అనార్ధాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు, గౌరవరం పంచాయతీ కార్యదర్శి రవిచంద్రకుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, మహిళా పోలీస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్లపై జడ్‌పిటిసి ఆగ్రహం




**కలువాయి అక్టోబర్ 22 ప్రభాతవార్త** ప్రభుత్వం కోట్లాదిరూపాయాలు వెచ్చించి అంగన్‌వాడీ సెంటర్‌లలో చిన్నారులకు,బాలింతలకు,గర్బవతులకు అన్ని సౌకర్యాలు కల్పించమని చెబుతుంటు పొదలకూరు సెక్టార్ పరిధిలోని కలువాయి మండలంలో అందుకు విరుద్దంగా ఉందని జడ్‌పిటిసి బులగాకులు అనీల్‌కుమార్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు.శుక్రవారం ఎంపిపి ఆర్‌లక్ష్మిదేవి అద్యక్షతన మండల పరిషత్ కార్యాలయం నుందు జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన అ ంగన్‌వాడీ సూపర్‌వైజర్ల పైన అంసతృప్తి వ్యక్తం చేశారు. సూం ర్‌వైజర్లు పనితీరు మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో విద్యా,వైద్యం,వ్యవసాయం ఇరిగేషన్ ప్రత్యేకంగా అంగన్‌వాడీ శాఖలతోపాటు పలు శాఖల సమీక్షా సమావేశం జరిగింది. సిడిపిఒ అన్నపూర్ణమ్మ మాట్లాడుతు మండలంలో అంగన్‌వాడీ సెంటర్ల నందు నిర్వహించవల్సిన పలు అంశాలు మాట్లాడారు. అనంతరం చింతలాత్మకూరు ఎస్‌సి కాలనీనందు జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి మహిళతో కలిసి శుక్రవారం పరిశీలించగా సెంటర్‌లో అపరి శుభ్రత నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర ్బంగా అనీల్‌కుమార్‌రెడ్డి అంగన్‌వాడీ సెంటర్‌లకు వెళ్లి సమస్యలు మేము గుర్తించేంత వరకు మీరు ఏమి చేస్తున్నారు సూపర్‌వైజర్లుగా మీ బాద్యతలు ఏమిటని చింతలాత్మకూరు సూపర్‌వైజర్ పద్మావతిపై మండిపడ్డారు. సూపర్‌వైజర్‌గా మీరు నిర్వహించే తీరు బా గులేదంటు అసహనం వ్యక్తం చేశారు. తహసిల్దారు సోమ్లానాయక్ మాట్లాడుతు అంగన్‌వాడీ సెంటర్ల నందు బాద్యతగా సూపర్‌వైజర్లు మెలగాలని చినా ్నరుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఆయన సూచించారు.రాబోవు రబీసీజన్‌లో ఏ పంటలైతే మార్కెట్‌లో రైతులకు లాభసాటిగా ఉంటాయో ఆవిత్తనాలు మాత్రమే రైతులకు అందించి కొనుగోలు సమయంలో కూడా వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆర్‌బికె కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉండేందుకు సరిపడా ఎరువులను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అదికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి,దొంపా రమాదేవి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'బాబు' భరోసాతో టిడిపి శ్రేణుల్లో హర్షం



**వింజమూరు,అక్టోబర్22,ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు ఉదయగిరి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ బొల్లినేని రామా రావు విషయంలో రానున్న ఎన్నికల్లో టిక్కెట్టు ఇచ్చే విషయమై సానుకూల వైఖరి వ్యక్తపరచడం హర్షనీయమని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు శుక్రవారం ఉం డవల్లిలో జరిగిన చంద్రబాబునాయుడుతో ముఖాముఖి సమావేశంలో ఉద యగిరికి ప్రాధమిక అభ్యర్థిత్వం నిర్ధారించడం శుభపరిణామమన్నారు. గత కొద్దిరోజులుగా రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్న నేపథ్యంలో అధినేత అందించిన భరోసా నియో జక వర్గంలోని బొల్లినేని వర్గీయుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఉదయగిరి టిడిపి అభ్యర్థిగా నూటికి నూరు శాతం సరైనవాడని తెలిపారు. బొల్లినేని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉదయగిరి అభివృద్ధి పథంలో నడిచిందన్నారు . ఆయన కాలంలో వర్గరాజకీయాలను, గ్రూపు రాజకీయాలను ఏనాడు పెంచిపోషించలేదన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సమానమనే సానుకూల దృక్పథంతో అడుగులు ముం దుకు వేసి అభివృద్ధి చేసి చూపిన నాయకుడన్నారు. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబం ధించి ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొని టిడిపి సూచించిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని మం డల నాయకులను కోరారు .

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి



**వింజమూరు,అక్టోబర్22 ,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ బలపరచిన తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ చన్నారెడ్డి దయాకర్‌రెడ్డి విజయానికి మేధావులు, పట్టభద్రులు సహాయ సహకారాలు అందించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి కోరారు. స్థానిక బిజెపి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో దయాకర్‌రెడ్డి విజయానికి చేపట్టాల్సిన వ్యూహంపై చర్చించారు. అనంతరం పట్టణంలోని పట్భద్రులను కలిసి ఓటు నమోదు చేయించడంతోపాటు వారి ఓటును విద్యావంతుడైన దయాకర్‌రెడ్డికి వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా పులిచర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యావిలువలు కలిగి మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన దయాకర్‌రెడ్డి విద్యార్థి దశనుండి సేవా భావాలు అలవరచుకున్న ఉత్తముడని కొనియాడారు. అఖిలభారత విద్యార్థి పరిషత్ లో విద్యార్థిసంఘ నేతగా , విద్యారంగంలో విద్యార్థుల ఉజ్వల భవితకు విఘాతం కలిగించే అనేక ప్రభుత్వ చర్యలపై పోరాడి విజ యాలను సొంతం చేసుకున్న నాయకుడన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దేగా మధు, మండల ప్రధాన కార్యదర్శి మెంటా రమేష్, ఐటిసెల్ ప్రతినిధి గోపికృష్ణ, బిజెపి యువ నాయకులు లెక్క మనేని రాజేష్‌నాయుడు, ఉమామహేశ్వర్‌రావ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కరేడులో ఫ్యామిలీ ఫిజిషియన్ ట్రైల్ రన్



**ఉలవపాడు, అక్టోబరు 22, ప్రభాతవార్త** కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అలగాయపాలెం గ్రామంలో సచివాలయం వద్ద ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఫ్యామిలీ ఫిజిషియన్ ట్రైల్‌రన్ కార్యక్రమం శని వారం వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రారంభించారు. గ్రామం మొత్తం ఈ కార్యక్రమం గురించి ముందు రోజు ప్రజలందరికి తెలియపరిచి, వారనందరిని పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. గ్రామంలో పెరాల సిస్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి పలకరించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతీ అంశమును ఈ కార్యక్రమం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ బి.పవన్‌కుమార్, ఏఎ న్ఎం బి.హైమావతి, వైశాలిని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు అశ్రకుల్లఖాన్ జయంతి వేడుకలు



**కందుకూరు,అక్టోబర్22,ప్రభాతవార్త** కందుకూరు వైయస్సా ర్‌సీపి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు అశ్రకుల్లఖాన్ జయంతి వేడుకలు శనివారంనిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా రహీం మాటా ్లడుతూ భారతదేశం కోసం ఎందరో ముస్లింలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు.అందులో 27సంవత్సరాలకే అశ్రకుల్లాఖాన్ బ్రిటీష్ పాలకులచేత ఉరితీయబడ్డారని చెప్పారు.అటువంటి వ్యక్తిని గుర్తుంచుకోవడం భారతదేశప్రజల అదృష్టమన్నారు.మహనీయులు త్యాగాలతోనే ఈ రోజు భారతీయులు స్వతంత్రంగా బ్రతుకుతున్నారనిపేర్కొన్నారు.ఆ రోజుల్లో హిందూ ముస్లింలు ఐకమత్యంతో ఆంగ్లేయులను ఎదిరించడం అందరికీ తెలిసిన విషయమేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రహీంతోపాటు ముస్లిం వెలే ్ఫర్ అధ్యక్షులు కరిముల్లా,మైనారిటీ నాయకు లు మస్తాన్‌వలీ,బా బు,ము జికీర్,నయూం బాషా,డాక్టర్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులపై జిల్లా ఎస్పీ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్‌డిపిఎస్ కేసులపై దర్యాప్తు చేస్తున్న అధికారులు, అడిషినల్ ఎస్పీలతో జిల్లా ఎస్పీ విజయరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి గంజాయి కేసులో ముద్దాయిలకు కఠిన శిక్షలు పడేలా సంబంధించిన అధికారులకు ఆదేశాలిచ్చారు. లీగల్‌గా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై కూలంకషంగా చర్చించి తీసుకోవాలన్నారు. గంజాయి నియంత్రణపై పలు సూచనలు చేశారు. జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలతో, ప్రత్యేక నిఘా పెట్టి నిరంతర దాడులు చేసి సమాజాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి మహమ్మారిని మూలాల నుంచి అడ్డుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిషేదిత పదార్థాలు, ప్రాణాలకు హాని కలిగించే గుట్కా, పొగాకు, గంజాయి వంటి ఉత్పత్తులను ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా అమ్ముతున్న వారిపై ముమ్మరంగా సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా గంజాయి క్రయ విక్రయాలు జరిపినా, సేవిస్తున్నా సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని జిల్లా ప్రజలను కోరారు.

## తిప్ప గురుకుల పాఠశాలకు నీటి వసతి కల్పించాలి



**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి డివిజన్‌లోని తిప్ప దగ్గర వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు తక్షణమే నీటి వసతి కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం మల్లి మాట్లాడారు. తిప్ప సమీపంలో వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులలో సుమారు 600 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఆడ పిల్లలకు ప్రతి నిత్యం స్నానాలకు, ఇతర అవసరాలకు నీటి అవసరం వుంది. అక్కడ వున్న బోరు చెడిపోయింది. నీళ్ల తొలడానికి కాంట్రాక్టర్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయనకు సంవత్సరం నుండి బిల్లులు రానందున నీళ్ల తోలడం వారం రోజుల నుండి నిలిపివేశాడన్నారు. దీంతో ఆడపిల్లల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదన్నారు. ప్రిన్సిపాల్‌ని ప్రశ్నించగా నిధుల కోసం ప్రయత్నిస్తున్నామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడన్నారు. వెంటనే నీటి వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతిప్రభాకర్, యం.శాంతికుమారి, బి.సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో స్టేట్‌మీట్‌లో మెడల్ సాధించిన నారాయణ విద్యార్థి



కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త గుంటూరు జిల్లా రేపల్లెలో ఇటీవల జరిగిన తైక్వాండో స్టేట్‌మీట్‌లో కావలి నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి నూతలపాటి సాయిచరణ్ జూనియర్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి తనసత్తా చాటాడు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగిరెడ్డి, అధ్యాపకులు సాయిచరణ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే తైక్వాండో మీట్‌లో కూడా ఉన్నత స్థానాన్ని సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సాయిచరణ్‌కు అభినందనలు తెలిపారు.

## బాలుడు అదృశ్యం



**కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి ముసునూరు వినాయక కాలనీకి చెందిన 6 సంవత్సరాల కల్లూరి తేజ అదృశ్యమయ్యాడు. కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. కావలి ముసునూరు వినాయక కాలనీకి చెందిన కల్లూరు తేజ 1వ తరగతి చదువుతున్నాడని తెలిపారు. ఈ నెల 20వ తేది మధ్యాహ్నం 3 గంటలకు ఇంటి వద్ద నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. అప్పటి నుంచి కనపడ లేదని తెలిపారు. తేజ కనిపించకపోవడంతో బాలుడు అమ్మమ్మ కల్లూరి కుమారి అన్ని చోట్ల వెతికినా కనపడకపోవడంతో కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. బాలుడి అమ్మ అయిన కామాక్షి భర్తతో విడిపోయి ప్రస్తుతం బెంగుళూరులో పనిచేసుకుంటుందని తెలిపారు.కుమారుడు తేజను ఆమె అమ్మకుమారి వద్దవదిలి పెట్టి వెళ్లిందని తెలి పారు. ఎవరికైనా ఆచూకి తెలిసిన వెంటనే కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేయాలని కోరారు.

## దీపావళికి సిద్దమవుతున్న పల్లెలు

**మనుబోలు, అక్టోబరు 22 ప్రభాతవార్త** దీపావళి జరుపుకునేందుకు పల్లెలు సిద్దమయ్యాయి. రెండేళ్ళ కరోనా తర్వాత దీపావళిని ఘనంగా జరుపుకునేందుకు పల్లె ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీపావళికి రెండు రోజులే గడువు వుండటంతో పట్టణాలు, మండల కేంద్రాలలో దీపావళి వ్యాపారాలు జోరు అందుకున్నాయి. అలాగే ముఖ్యమైన టపాసుల వ్యాపారస్తులు లైసెన్సులు రెన్యువల్ చేసుకొని టపాసుల అమ్మకానికి సిద్ధమయ్యారు. కళ్యాణమండపంలో స్టాల్స్ అన్ని పెట్టి అమ్మడానికి రెవెన్యూ, పోలీస్ శాఖ, ఫైర్ ఆఫీస్ వాళ్లు అనుమతులు ఇచ్చారు. దీపావళికి వాన గండం పొంచి వుంది. వర్షం కురవపోతే దీపావళి దూమ్ దామ్‌గా జరుపుకోవాలని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరామపురంలో టపాసుల వ్యాపారులు అధికారులను కలిసి అనుమతులు తెచ్చుకున్నారు. టపాసుల ధరలు ఆకాశాన్నంటడంతో పేద వారు టపాసులు కొనే పరిస్థితి కనిపించడం లేదు. చాలా మంది పేద వారు దీపాలు వెలిగించి నిరాడంబరంగా నరకచతుర్దశి, దీపావళిని జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో విద్యార్థులు దీపావళికి ఘనస్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నారు.

## ఆయుష్షు తీరిన భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

### - బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది




**నెల్లూరు టౌన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిలయంగా సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంక్షేమ భవన సముదాయాలు ప్రస్తుతం ఆయుష్షు దాదాపు తీరినట్లే. ప్రస్తుతం ఈ భవనాలు అన్ని చిన్నపాటి చినుకు పడిన ఉరుస్తూ ఉన్నాయి. ఇక వర్షాకాలం చెప్పనక్కర్లేదు. వర్షాలు కురిసినప్పుడు గదులు గోడల వెంబడి వర్షపునీరు వస్తున్నందున విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పెద్ద ప్రమాదాలే సంభవించే అవకాశం లేకపోలేదు. గతంలోనూ ఇలాంటి కొన్ని సంఘటనలు జరిగి తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న దాఖలాలు లేకపోలేదు. అలాగే వర్షపునీరు కార్యాలయంలోకి ప్రవహిస్తుండడంతో సిబ్బంది, అధికారులు తీవ్ర అసౌకర్యానికి కావాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. వర్షాకాలం ఈ భవనాల్లో విధులు నిర్వర్తించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం గుప్పెట్లో ఉండాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఈ భవన సముదాయంలో నిర్వహిస్తున్న వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. నెల్లూరు నగరంలో సుబేదారుపేటలో సుమారు 40 సంవత్సరాల క్రితం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంక్షేమ భవనాల సముదాయాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఈ సముదాయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయము, ఎస్సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయము, ఆర్థిక సాక్షరతా కేంద్రము, అమూల్య, జాతీయ బాల కార్మిక పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయాలు ఉన్నాయి. ప్రధానంగా ఈ భవనాలకు ప్రవేశ మార్గం వద్ద నిర్మించిన ఫోర్ట్ బండా దాదాపు శిథిల స్థితిలో దర్శనమిస్తోంది. గత కొన్నేళ్ల క్రితం ఈ ఫోర్ట్



బండ ధ్వసంమై కమ్ములు తుప్పు పట్టి ఉండగా తాత్కాలికంగా సిమెంట్ పూత పూశారు. అయినప్పటికీ ఎప్పుడైనా ఏ క్షణమైనా ఈ బండ కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ భవనాలు చాలా వరకు దెబ్బతిని ఉండగా వీటికి నిర్మించిన పిల్లర్లు సైతం సిమెంటు కాంక్రీటు నుంచి బయటపడి తుప్పు పట్టి కనిపిస్తున్నాయి. ఇక్కడ ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అన్ని దాదాపు అటు ఇటుగా జిల్లా స్థాయి అధికారుల ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నవే. అలాగే అధికారులు ఉపయోగించిన ఐదు ప్రభుత్వ వాహనాలు మూల పడేయడంతో అవి తుప్పు పట్టిపోయి ఉన్నాయి. ఈ వాహనాలు ఉపయోగకపడకపోతే వాటిని తుక్కు కిద అయినా వేలం వేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలా అనే ఆలోచన చేయాల్సిన ఆవశ్యకత కూడా లేకపోలేదు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఇంజనీరింగ్ అధికారులచే ఈ భవనాలు వినియోగించడం



సంక్షేమమా కాదా నిర్ధారించి ఆయుష్షు తీరిన భవనాలు అయితే వెంటనే వాటిని తొలగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అప్పటివరకు ఇక్కడ ఉన్న భవనాలను జిల్లా కేంద్రంలో నిరుపయోగంగా ఉండా వినియోగించేందుకు అవకాశాలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లోకి తాత్కాలికంగానైనా మార్చాల్సిన ఆవశ్యకత కూడా ఉంది.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**కందుకూరు, అక్టోబర్22, ప్రభాతవార్త** శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి సిఎం సహాయనిధి నుంచి మంజూరైన చెకు ను ఓ బాధిత కుటుంబానికి అందించి ఆదుకున్నారు.వలేటివారిపాలెం మండలం నేకునాంపురం గ్రామనికి చెందిన వంశీ కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది.గతంలో ఈతకు వెళ్లి బావిలో జారిపడ్డారు.ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనలో పరిస్థితివిషమించడంతో ఒంగోలు వైద్యశాలలో వైద్యం చేయించుకుంటున్నారు.పేదకుటుంబం కావడంతో వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యేని ఆశ్రయించారు.స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 18వేల రూపాయలనుమంజూరు చేయించి శనివారం మద్దాల వంశీ తల్లికి ఈ చెక్కును అందజేయడం జరిగింది.

## మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు



**వలేటివారిపాలెం, అక్టోబర్22, ప్రభాతవార్త** ప్రసిద్ధి చెందిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం శనివారం భక్తులతో కిటికిటలాడింది.పలువురుప్రముఖులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.శనివారం నెల్లూరు జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు కుటుంబసభ్యులు,కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక కుటుంబసభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు.వారు ప్రత్యేక పూజలునిర్వహించారు.ఆలయ అధికారులు కలెక్టర్,సబ్‌కలెక్టర్ కుటుంబసభ్యులకు స్వాగతం పలికి దగ్గరుండి పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అనంతరం వారు ఆలయ పరిసరప్రాంతాలను పరిశీలించారు.దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు.

## నాడు-నేడు పనుల్లో అలసత్వం వద్దు



**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనుల్లో అలసత్వం లేకుండా నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జగనన్న హౌసింగ్, నాడు-నేడు , జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు , గ్రామ సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు పనులకు సంబంధించి 32 పాఠశాలల్లో 2.20 కోట్ల నిధులు మంజూరైతే ఇప్పటివరకు 1.40 కోట్ల మేర పనులు మాత్రమే చేపట్టారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పనులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా జగనన్న స్వచ్ఛ సంకల్పంపై సంబంధిత అధికారులు స్పందించి ప్రత్యేక దృష్టి సారించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా జగనన్న కాలనీల్లో గృహ స్థలాలు పొందిన లబ్దిదారులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు తమవంతు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా స్పందన అర్జీల పరిష్కారంలో దృష్టి పెట్టి సకాలంలో వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఎంపీడీవో శ్రీహరి, ఎంఈవో రహీమ్, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి , తదితరులు ఉన్నారు.

## విద్యార్థినిలో సాంకేతిక నైపుణ్యత అద్వితీయం




**కోవూరు, అక్టోబర్22 ప్రభాతవార్త** : జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు తమ సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి నూతన టెక్నాలజీతో రొబోటిక్ అంశాలను తయారు చేయడం అద్వితీయమని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని బాలికోన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో జరుగుతున్న రొబోటిక్ అంశం ముగింపు సమావేశాన్ని శనివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలల విద్యార్థినులు రొబోటిక్ సాంకేతిక అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని టెక్ టీమ్ సొల్యూషన్స్ సహకారంతో ఉపాధ్యాయులు ఇచ్చిన స్ఫూర్తితో వాటిని సొంతంగా తయారు చేసే స్థాయికి రావడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులను రానున్న రోజుల్లో శాస్త్రవేత్తలుగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఆ దిశగా తాము విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా దృష్టి పెట్టామన్నారు. ఈ సందర్భంగా రొబోటిక్ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విథ్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ గైడ్ కె. భారతి, ఉపాధ్యాయులు డి. శైలజ, ఎస్ రాధిక, డి. యశోధ, కె. అరుణ, వై. ప్రభావతి, శివజ్యోతి, టెక్ సొల్యూషన్ ప్రతినిధులు కార్తీక్, శ్రీకాంత్, సుధారాణి, జయశ్రీలు ఉన్నారు.

## డిసెంబర్ నాటికి గృహాల రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** నవరత్నాలు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గృహాలు అందించే కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను డిసెంబర్ నాటికి ముగించనున్నామని కమిషనర్ డి.హరిత తెలిపారు. శనివారం టిడ్కో గృహాలు, జగనన్న కాలనీల ప్రగతిపై హౌసింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గృహాలు మంజూరైన లబ్దిదారులు కొంతమంది ప్రస్తుతానికి అందుబాటులో లేరని, వారిని సంప్రదించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో తాత్కాలికంగా స్థిరపడిన గృహాల లబ్దిదారులకు సమాచారం అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. జగనన్న కాలనీలు, టిడ్కో గృహ సముదాయాల్లో త్వరితగతిన మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ సెక్రటరీ హేమావతి, టిడ్కో అధికారి రామసుబ్బారావు, హౌసింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశానవాటికల అభివృద్ధికి కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు22 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో అని ్న స్మశానవాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నానని స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం 22వ డివిజన్ జనశక్తినగర్ నుండి ప్రారంభించారు. స్థానిక కర్మక్రతువుల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో హిందూ, ముస్లిం, క్రిష్టియన్ తేడా లేకుండా అన్ని స్మశానవాటికలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కర్మక్రకతువుల భవన నిర్మాణానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. స్మశానవాటికలు ఆహ్లాదకరంగా ఉండేలా తగు చర్యలు తీసుకున్నామన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ మూలే విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు చేజర్ల మహేష్, మొయిళ్ళగౌరి, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, అరవశాంతి, భీమినేని మురహరి, బూడిద సుప్రజ తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాదులతోట ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి



**నెల్లూరురూరల్, అక్టోబరు22 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని అల్లీపురంలో నూతనంగా నిర్మించిన సమాదులతోట ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని ఫాస్టర్లకు స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని వైకాపా రూరల్ కార్యాలయంలో ఫాస్టర్లతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నవంబరు రెండున సమాధుల పండుగ సందర్భంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఫాస్టర్లకు అండగా ఉంటామని హామి ఇచా ్చరు. ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పరిష్కారానికి తనవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నా రు. మేయర్ పొట్లూరు స్రవంతి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫాస్టర్లు అధికసంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డితో 'వేనాటి' భేటీ



**నెల్లూరురూరల్, అక్టోబరు22 ప్రభాతవార్త** రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సీనియర్ న్యాయవాది వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి నగరంలోని వైకాపా రూరల్ కార్యాలయంలో శనివారం భేటీ అయ్యారు. జిల్లా బార్‌అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వరరెడ్డి, న్యాయవాది రోజారెడ్డి తదితరులు ఎమ్మెల్యే కోటంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించారు. వివిద అభివృద్ది కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కోటంరెడ్డిని అభినందించారు. ఆనం కుటుంబ సన్నిహితులైన వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే కోటంరెడ్డిని కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## నలంద టాలెంట్ స్కూలులో దీపావళి సంబరాలు




**కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని నలంద టాలెంట్ స్కూలులో శనివారం ముందస్తు దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల చైర్మన్ మహ్మద్ మజహర్, డైరెక్టర్స్ మహ్మద్ వసీం,మహ్మద్ ఫహీంలు పాల్గొని దీపావళి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తమ జీవితాలలో చీకటిలను తరిమేసి వెలుగులను నింపుకోవాలని తెలియజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు టపాసులు కాలుస్తూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మెహర్‌తాజ్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ గుఫ్రాని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమపదకాలు




సీతారామపురం, అక్టోబర్22, ప్రభాతవార్తః రాష్ట్రంలో రాజకీయాలకు కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పదకాలు అందిస్తున్న ప్రభుత్వం వై.కా.ప ప్రభుత్వమేననిఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి.చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని మారంరెడ్డిపల్లి పంచాయతీలో నిర్వహించిన గడప,గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి.చంద్రశేఖరరెడ్డి,నియోజకవర్గ ప్రచారకార్యదర్శి శాంతికుమారిలు పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతికుటుంబానికి సంక్షేమపదకాలు అందాయాలేదా అని ఆరాతీశారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతికుటుంబానికి లబ్ది చేకూరిందన్నారు.మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో వుంటే మేలు జరుగుతుందని 2024ఎన్నికల్లో వై.కా.పాను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈకార్యక్రమంలో ఎం.పి.పి చింతంరెడ్డి పద్మావతి,మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి,వై.కా.పానేతలు పాసెం.రమణయ్య,రామ్మోహన్‌రెడ్డి,కలివెల ఎలీషాకుమార్, చప్పిడి.తిరుపతిరెడ్డి తహసిల్‌దార్ షాజియ,ఎం.ఇ.ఒ మస్తాన్‌వలి,ఇ.ఒ.పి.ఆర్.డి భార్గవి తదితరులు పాల్గొన్నారు.